**PRESS RELEASE**

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in
www.rbi.org.in\hindi
e-mail: helpprd@rbi.org.in

**PRESS RELATIONS DIVISION**, Central Office, Post Box 406, Mumbai 400001
Phone: 2266 0502 Fax: 2266 0358, 2270 3279

జూలై 24, 2007

# వడ్డీ వ్యాపార (మనీ లెండింగ్) చట్టాల సమీక్ష పై సాంకేతిక బృందం సమర్పించిన నివేదికపై అభిప్రాయసేకరణ

భారతీయ రిజర్వు బ్యాంకు తమ (2006-07) వార్షిక విధాన ప్రకటన, పేరా 153 నందు - (ఎ) ప్రస్తుతం అమలులో ఉన్న వడ్డీ వ్యాపార చట్టాల పనితీరు, (బి) ఆయా రాష్ట్రాలలో సదరు చట్టాలను అమలుపరచే యంత్రాంగాన్ని పునస్సమీక్షించడానికి, (సి) గ్రామీణ ప్రజానీకం యొక్క సంక్షేమం దృష్ట్యా, ఆయా చట్టాలు - అమలుపరచే యంత్రాంగాల పనితీరులో మెరుగుదలకై రాష్ట్రాలకు తగు సలహాలనివ్వడానికి ఒక సాంకేతిక బృందాన్ని (టెక్నికల్ గ్రూప్) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది.

తదనుగుణంగా అప్పటి రిజర్వు బ్యాంకు లీగల్ అడ్వయిజర్ శ్రీ ఎస్.సి. గుప్తా నేతృత్వంలో ఎంపిక చేసిన మూడు రాష్ట్ర ప్రభుత్వాల కార్యదర్శులు, రిజర్వు బ్యాంకు సీనియర్ అధికారులతో కూడిన ఒక సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేసింది. మరో పదకొండు రాష్ట్రాల ప్రతినిధులు ఈ బృందంలో ఆహ్వానితులుగా ఉన్నారు.

ఈ బృందం, దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఆచరణలో గల వడ్డీ వ్యాపార కార్యకలాపాల్ని, సర్వే ద్వారా గ్రహించిన కొన్ని క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితుల్ని, వడ్డీ వ్యాపార వ్యవస్థను, ఆర్థిక సంస్థలతో కలిసిపనిచేయడానికి సానుకూల పడుతుందో లేదో పరిశీలించడం, వడ్డీ వ్యాపార కార్యకలాపాలను క్రమబద్ధీకరించడంలో ఇతర దేశాలలో ఆచరణలో ఉన్న అంశాలను సమగ్రమైన సంప్రదింపుల పద్ధతిలో అధ్యయనం చేసింది.

ఈ బృందం, సమగ్రమైన వడ్డీ వ్యాపార చట్టాలు లేని రాష్ట్రాల కోసం, ఒక నమూనా చట్టాన్ని రూపొందించి, వాటి పరిశీలన, ఆమోదాల కోసం ఆయా రాష్ట్రాలకు సిఫార్సు చేసింది. ఈ నమూనా చట్టాన్ని మనదేశంలో మరియు విదేశాలలో అమలులో ఉన్న చట్టాల్లోని ప్రత్యేక అంశాలన్నింటినీ ప్రతిబింబించే విధంగా రూపొందించడం జరిగింది. త్వరితమైన, ఆచరణాత్మకమైన వివాద పరిష్కార యంత్రాంగం ఏర్పాటు చేయడం కోసం, చట్టాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడం కోసం, ఆయా రాష్ట్రాలలో అమలులో

ఉన్న ప్రస్తుత చట్టాలకు సవరణలను కూడా ఈ బృందం సిఫార్సు చేసింది. ఈ బృందం ప్రతిపాదించిన నమూనా చట్టంలో ఈ క్రింది అంశాలు ఉన్నాయి.

- వడ్డీ వ్యాపారుల (మనీ లెండర్స్) తప్పనిసరి రిజిస్ట్రేషన్ మరియు రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ (రెన్యూవల్) కోసం సరళమైన, సునాయాసమైన విధానం.
- మెరుగైన ఆచరణ కోసం, సరళీకృతమైన వివాద పరిష్కార యంత్రాంగం.
- వడ్డీ వ్యాపారులు విధించగలిగే గరిష్టమైన వడ్డీరేటును నిర్ణయించడంలో 'డండూపాట్' నిబంధనను అమలుపరచడం
- కాలానుగుణంగా, మార్కెట్ రేట్లననుసరించి గరిష్టవడ్డీ రేట్లను నిర్ణయించడం.

తగిన రక్షణ చర్యలు తీసుకొని వడ్డీ వ్యాపారులను 'గుర్తింపు పొందిన ఋణదాత'గా భావిస్తు, సాంప్రదాయ రంగానికి అదనపు ఋణ వితరణ సాధనంగా ఉపయోగించుకోవడానికై, వడ్డీ వ్యాపారుల వ్యవస్థను, సాంప్రదాయ పరపతి సంస్థలతో అనుసంధానించే విషయాన్ని కూడా ఈ బృందం పరిశీలించింది.

ఈ బృందం పూర్తి నివేదిక రిజర్వు బ్యాంకు వెబ్‌సైట్ (www.rbi.org.in) నందు లభ్యమవుతుంది. ఈ నివేదికలో వ్యక్తపరచిన అభిప్రాయాలు సాంకేతిక బృందంలోని సభ్యుల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే. అవి వారు ప్రాధినిత్యం వహించే సంస్థల అభిప్రాయాలను ప్రతిబింబించవు.

సంబంధిత ఆసక్తిగల వ్యక్తులు ఈ బృందం సిఫార్సులపై తమ అభిప్రాయాలను ఈ ప్రకటన తేది నుండి నాలుగు వారాలలోపు, శ్రీ జి. శ్రీనివాసన్, చీఫ్ జనరల్ మేనేజర్, గ్రామీణ ప్రణాళిక మరియు పరపతి విభాగం, భారతీయ రిజర్వు బ్యాంకు, కేంద్రీయ కార్యాలయం, షాహిద్ భగత్‌సింగ్ రోడ్, ముంబాయి-400001కి గాని లేదా ఇ-మెయిల్ (gsrinivasan@rbi.org.in) ద్వారా గాని పంపగలరు.

జి. రఘురాజ్

డిప్యూటీ జనరల్ మేనేజర్

ప్రెస్ రిలీజ్: 2007-2008/114